# మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన జెండా ఎగురవేస్తాం

- జనసేన రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్

**మేడ్చల్, (ప్రజాస్వరం) :**

మేడ్చల్ జిల్లా లో జరగబోయే ఎల్లంపేట్, అలియ బాద్, మూడు చింతల పల్లి మున్సిపాలిటీ ల ఎన్నికల్లో జనసేన పార్టీ జెండా ఎగరడం ఖాయమని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిమ్మకాయల పెద్దిరాజు,గరగ నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తలు, నాయకులు,వీర మహిళల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు,యువకులు ,వీర మహిళలు సుమారు 150 మంది పార్టీ లో చేరినట్లు ఆయన తెలిపారు.పార్టీ లో చేరిన వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో జనసేన జెండా ఎగురవేసి ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు.పార్టీ లో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్. కె. ఇబ్రహీం లతో పాటు నాయకులు,కార్యకర్తలతో పాటు వీర మహిళలు పాల్గొన్నారు.





# ఆయు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**జవహర్ నగర్, జనవరి 20,(ప్రజాస్వరం) :**

ఆయు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో మహిళలకు, చిన్న పిల్లలకు సంబంధించిన పలు రకాల వైద్య సమస్యలపై గైనకాలజిస్టు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఆయు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇలాంటి వైద్య సేవలు అందజేయడం అభినందనీయమని రెడ్డి సెట్టి శ్రీనివాస్ అన్నారు ,ఈ కార్యక్రమంలో నాయకులు కోటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ యువరాజ్, శారద మనోహర్ రెడ్డి, వైద్యులు రవళి, సాయి ప్రియ, అనూష, నజియా, సుకన్య, మొగులాయి, నవీన తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**గజ్వేల్, జనవరి 20 (ప్రజాస్వరం):**

వర్గల్ మండలం నాచారం గ్రామంలో సిసి రోడ్లకు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు దాదాపు 20 లక్షల పనుల కోసం శంకుస్థాపన చేశారు. ఎన్నో సంవత్సరాల గ్రామస్తుల కోరిక ఇప్పటితో నెరవేరబోతుందని గ్రామస్తులందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు పూదరి నందన్ గౌడ్, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ ఈసురి సారిక, ఉప సర్పంచ్ బుస వినయ్, వార్డు మెంబర్లు గ్రామ సీనియర్ నాయకులు కట్ట రమేష్ , బండ్ల రవీందర్, నరేష్, పర్స యాదగిరి, బుస నరసింహులు , బాదే వాసుదేవ్ పాల్గొన్నారు.

# నూతన విత్తన చట్టాన్ని ఉపసంహరించాలి

- యూరియా ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలి
- ఖాళీగా ఉన్న వ్యవసాయ అధికారుల పోస్టులను భర్తీ చేయాలి
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్
- వరంగల్ జెడిఏ ఆఫీస్ వద్ద ఏఐకేఎఫ్ ధర్నా- మెమోరాండం

**వరంగల్ జిల్లా బ్యూరో, జనవరి 20, ప్రజాస్వరం :**




రైతులకు హాని కలిగించి విత్తన వ్యాపారులకు పెట్టుబడుదారులకు మేలుచేసే కేంద్ర నూతన విత్తన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. రైతులకు యూరియా అందకుండా ఇబ్బందులకు గురిచేసే ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ వ్యవసాయ అధికారి (జెడిఎ) కార్యాలయం వద్ద రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన గురించి కార్యాలయ అధికారి విజయ లక్ష్మి కి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ సమాజం మనుమడకు జీవనాధారమైన వ్యవసాయరంగాన్ని రైతులను ఆదుకోవడం కోసం పాలకవర్గాలు కృషి చేయాల్సింది పోయి వ్యవసాయాన్ని రైతులకు దూరం చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను విధానాలను పొందిస్తూ చిన్న సన్న కారు రైతులను దివాలా తీస్తూ ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నారని నూతన విత్తన చట్టాన్ని తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా విత్తనాలు ఎరువులు రుణాలు అందించకుండా కృత్రిమ కొరత సృష్టిస్తూ కుంటి సాకులతో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని యూరియా సబ్సిడీ ఎత్తివేసేందుకు కుట్ర చేస్తున్నారని అందులో భాగంగానే యూరియా కోసం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని తీసుకు వచ్చారని దాంతో కౌలు రైతులు ఇతర రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూరియా దొరకకా పంటల దిగుబడి తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది వ్యవసాయ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్న భర్తీ చేయకపోవడంతో క్షేత్రస్థాయిలో రైతులకు తగిన సహకారం అందడం లేదని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు హాని కలిగించే నూతన విత్తన చట్టాన్ని యూరియా ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి వ్యవసాయ శాఖలో ఖాళీగా ఉన్న సిబ్బందిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు ఉద్మృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబూరావు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్ జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్ గాజుల వెంకటయ్య ఉప్పలయ్య కృష్ణమూర్తి పాల్గొన్నారు.



# బీజేపీ కార్యాలయం ప్రారంభం




**గజ్వేల్, జనవరి 20 (ప్రజాస్వరం) :**

గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పర్యటించి భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే 9వ వార్డ్ 10వ వార్డ్ 12వ వార్డ్ లో భారతీయ జనతాపార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్,గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి నర్సింహా మరియు నియోజకవర్గం బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**చేగుంట, జనవరి 20 ( ప్రజా స్వరం ) :**

వ్యవసాయ పొలం వద్ద స్టార్టర్ డబ్బా మరమ్మత్తు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన చేగుంట మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మేకల కిష్టయ్య (52) రైతు తన వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు, ఇటీవల తనకున్న మూడు ఎకరాల వ్యవసాయ పొలం వద్ద వరి నాటు వేశారు. వరి పొలానికి నిరంధించేందుకు స్టార్టర్ డబ్బా వద్ద విద్యుత్ వైరు సవరిస్తుండగా ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ తగిలి వరి నాటు మడిలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, కొడుకు వేణు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ఈ మేరకు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



# ఎంజిఎన్ఆర్ఇజిఏ పేరు మార్పు విడ్డూరం



- గాంధీ లాంటి మహనీయుల పేర్ల మార్పు సరికాదు
- ఉపాధి హామీ చట్టం పని గంటల తగ్గింపు ను విరమించుకోవాలి
- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ జనవరి 20 (ప్రజా స్వరం) :**

దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా గాంధీ పేరును తొలగించి ఉపాధి హామీ కూలీల పని గంటలను తగ్గించడం ప్రజలను అవమాన పరచడమేనని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో మంగళవారం నిర్వహించిన దీక్షలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ ఏ పథకం పేరు మార్చడంతో పాటు కూలీల పని గంటలను తగ్గించడం కేంద్ర ప్రభుత్వం ప్రజల పట్ల చూపుతున్న వివక్షనని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఎంజిఎన్ఆర్జిఎస్ పథకం పేరును కొనసాగిస్తూ పని గంటలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల నాయకులు, ఆయా గ్రామాల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటవీ జంతువుల సర్వే ప్రారంభం




**తూప్రాన్ జనవరి 20 (ప్రజాస్వరం) :**

తూప్రాన్ మండలంలో అటవీ జంతువుల గణన సర్వే మొదలైందని అటవి శాఖ సెక్షన్ ఆఫీసర్ ఓం ప్రకాష్ తెలిపారు. ఈనెల 20 21 22 రోజులలో మాంసా ఆహార జంతువుల గణన ఉంటుందని 23 24 25 తేదీల రోజులలో శాఖాఆహార జంతువుల గణన సర్వే ఉంటుందని సెకషన్ అధికారి ఓం ప్రకాష్ వెల్లడించారు ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ చిరంజీవి శిక్షణ విద్యార్థులు పాల్గొంటున్నారు

## గజ్వేల్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



**గజ్వేల్, (ప్రజాస్వరం) :**

గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ తూంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి లు అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీ 3, 5,6వ వార్డు లో సీసీ రోడ్ల పని కి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి , మరియు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి లు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టాలి



**రామాయంపేట, జనవరి 20 ( ప్రజాస్వరం) :**

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద బిజెపి పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ గేటు ముందు బైఠాయించిన బిజెపి నాయకులు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. సంవత్సర కాలంలో 15వ ఫైనాన్స్ నుంచి విడుదలైన నిధులలో సుమారులకు 90 లక్షల రూపాయల మేర అవినీతి జరిగిందని వారు ఆరోపించారు. అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కమిషనర్ దేవేందర్, తో పాటు అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ర్యాలీగా వెళ్లిన బిజెపి నాయకులు తహసీల్దార్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. రెండు రోజుల్లో మున్సిపల్ కమిషనర్ పై చర్య తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ రాగి రాములు , ఓబీసీ మోర్చా రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ చితల శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు మన్నె ప్రవీణ్ రాజు, అక్కల అనిల్, పట్టణ ఉపాధ్యక్షులు నాగరాజు,భరత్, వెంకట్, స్వామి,యువ మోర్చా నాయకులు కన్నయ్య, మహిళా మోర్చా సభ్యులు లావణ్య గారు,మాజీ అధ్యక్షులు దయానంద్ గారు, బాను చందర్ గారు, సీనియర్ నాయకులు దామోదర్ గారు, ముత్తయ్య గారు, ముఖ్యనాయకులునవాత్ రాజు, కటికె కార్తీక్, బాసం అనిల్, గిరి, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ స్థాయిలో సీఎం కప్ క్రీడలు నిర్వహించాలి

**జగదేవపూర్, జనవరి20 (ప్రజాస్వరం) :**



ప్రతీ గ్రామ పంచాయతీ స్థాయిలో సిఎం కప్ క్రీడలను గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో హట్టాసంగా నిర్వహించాలని జగదేవపూర్ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి పి. వేణు గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2వ సిఎం కప్ క్రీడలను గ్రామ స్థాయి లో సర్పంచ్ చైర్మెన్ , కో ఛైర్మెన్ గా పంచాయతీ కార్యదర్శి, కన్వీనర్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయి లు, సభ్యులు గా పీఇటీ, సభ్యులు గా జి పి ఓ, ఒక సీనియర్ ప్లేయర్ తో కమిటీ ఏర్పాటు చేసి క్రీడలు నిర్వహించాలి అని, పోటీలకు ముందస్తుగా క్రీడాకారుల నుండి ఆన్లైన్ లో జట్ల ను రిజిస్ట్రేషన్ తీసుకోవాలని, ఈ క్రీడలను ఈ నెల 21,22 తేదీలలో గ్రామ స్థాయిలో వాలీబాల్, కోకో, కబడ్డీ, వివిధ రకాల క్రీడలు నిర్వహించి.విజేతలుగా నిలిచిన జట్లను మండల స్థాయి కి పంపాలని అన్నారు. ఏవైనా గ్రామాల్లో పూర్తి స్థాయి జట్లు రాకపోతే రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకు మండల స్థాయి కి పంపాలన్నారు. మండల స్థాయిలో సిఎం కప్ పోటీలు 29, 30న నిర్వహించ నున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ




**జవహర్ నగర్, జనవరి 20, (ప్రజాస్వరం) :**

జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోటరీ క్లబ్ ఆఫ్ సైనిక్ పూరి సభ్యులు విద్యార్థులకు 350 భోజనం ప్లేట్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆరోగ్యము కరమైన భోజనం అందినప్పుడే ఆరోగ్యంగా ఉండి మంచిగా ఉత్తీర్ణత సాధిస్తారన్నారు. రానున్న వార్షిక పరీక్షలలో కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అజాముద్దీన్, రోటరీ క్లబ్ సెక్రటరీ విజయలక్ష్మి, సభ్యులు మూర్తి ప్రకాయ్, శారద, నారాయణమూర్తి, శ్రీకాంత్, వెంకట మనోహర్, సయ్యద్ యూసుఫ్, శ్రీహరి, కళ్ళల్ కామేష్, బ్రహ్మకుమారి సంఘం గంగాధర్, ఉదయ్ కుమార్, గంగాధర్, ఉపాధ్యాయులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ సందర్శించిన శ్రీలంక మేయర్ల బృందం

**తూప్రాన్, జనవరి 20 (ప్రజాస్వరం ) :**



తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామాన్ని మంగళవారం శ్రీలంక దేశానికి చెందిన మేయర్ల బృందం ఎన్ ఐ ఆర్ డి ఆధ్వర్యంలో సందర్శించారు. గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనుల తీరుతనులను గ్రామ సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ వారికి వివరించడం జరిగింది. అంతకుముందు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అధికారుల బృందం గ్రామాన్ని సందర్శించారు. మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, రాక్ గార్డెన్, డంపింగ్ యార్డ్ లను పరిశీలించారు. అంగన్వాడీల పనితీరు, జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల పనితీరుపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మల్కాపూర్ అంచలంచెలుగా అభివృద్ధి చెంది మోడల్ విలేజ్ గా మారిన తీరుతనులపై శ్రీలంక ప్రజా ప్రతినిధుల బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్, ఎన్ ఐ ఆర్ డి ప్రతినిధి ఆశాలత, ఎంపీడీవో సతీష్, ఎంపీ ఓ సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ పల్లెపాటి స్వామి, టీజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, సత్యం, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు,మేకిన్ యువత, అంగన్వాడి టీచర్లు, స్వర్ణలత, లావణ్య, ఆశా వర్కర్ ఇందిరా, వివో ఏ సంతోష, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేని పెంట్ హౌస్ కూల్చివేత

**అమీన్ పూర్, జనవరి 20(ప్రజా స్వరం) :**

కోర్టు ఉత్తర్వుల మేరకు పటాన్ చెరు నియోజకవర్గం పటేల్‌గూడలోని సృజన లక్ష్మీ నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పెంట్ హౌస్‌ను మంగళవారం నాడు అధికారులు కూల్చివేశారు. జిహెచ్ఎంసి ఏసీపీ పవన్, టీపీబీఓ రోహన్ సింగ్ ఆధ్వర్యంలో రెవెన్యూ మరియు పోలీసు శాఖల సమన్వయంతో ఈ తొలగింపు ప్రక్రియను చేపట్టారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.



